


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 364 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ శనివారం ఆగస్టు 02 2025

## హైకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట

-ప్రజాప్రతినిధుల కోర్టులో నమోదైన కేసును కొట్టివేసిన ఉన్నత న్యాయస్థానం

-గత ఏడాది ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత ఫిర్యాదు

-కేసును కొట్టి వేయాలని హైకోర్టును ఆశ్రయించిన ముఖ్యమంత్రి

2



## ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం

-సొంత దర్యాప్తులో అటంబాంబు లాంటి ఆధారాలు గుర్తించాం:

-ఆ బాంబు పేలిన రోజు ఈసీ దాక్కోవడానికి అవకాశం ఉండదని వ్యాఖ్య

-బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపణ

-రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని వెల్లడి

-అధికారి రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని హెచ్చరిక

-రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కొట్టిపారేసిన ఎన్నికల సంఘం

ఓట్ల విషయంలో ఆరు నెలల పాటు సొంతగా దర్యాప్తు జరిపి, అణుబాంబు లాంటి ఆధారాలను గుర్తించామని, ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశం ఉండదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ ఈరోజు విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాహుల్ గాంధీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. తాజాగా, కేంద్ర ఎన్నికల సంఘంపై ఆయన మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. దానిని రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు.

2



## త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీ.. చంద్రబాబు


-కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందన్న సీఎం చంద్రబాబు

-పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్

-అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై వివరణ

-కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని క్యాడర్ కు దిశానిర్దేశం

2



## జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా.. నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల

-ఆగస్టు 7న నోటిఫికేషన్, 21న నామినేషన్‌కు చివరి తేదీ

నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయగా, దానిని రాష్ట్రపతి ఆమోదించడంతో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆగస్టు 7న నోటిఫికేషన్ విడుదల, 21న నామినేషన్ దాఖలుకు చివరి తేదీ, 22న స్క్రూటినీ ఉంటుంది. ఆగస్టు 25వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఉంటుంది. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు




ఉంటుంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేసినట్లు ఆయన రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు. పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్దతు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు

## ఎఫ్-35 యుద్ధ విమానాల కోసం అమెరికాతో చర్చలు జరగలేదు

: లోక్ సభకు తెలిపిన కేంద్రం

-కొనసాగుతున్న పార్లమెంటు సమావేశాలు

-ఎఫ్-35 విమానాల విక్రయంపై ప్రశ్న అడిగిన కాంగ్రెస్ ఎంపీ బల్వంత్ బస్వంత్ వాంఖడే

-రాతపూర్వక సమాధానం ఇచ్చిన విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్

2



## అన్నదాత సుఖీభవ పథకం కేంద్రంతో ముడి పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇవ్వాలి

-చంద్రబాబు ఎన్నికల వేళ రైతుకు రూ20 వేలు ఇస్తామన్నారన్న షర్మిల


-ఇప్పుడు కేంద్రం నిధులతో ముడిపెడుతున్నారని విమర్శలు

-రైతుకు నేరుగా రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్

ఏపీలోని కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చేది అన్నదాత సుఖీభవ కాదని, అన్నదాత దుఃఖీభవ అని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలు అందరికీ కాదని, కొందరికేనని ఆరోపించారు. ఏపీలో 76.07 లక్షల మంది రైతులుంటే... చంద్రబాబు సర్కారు ఎంపిక చేసింది కేవలం 47 లక్షల మందినే అని వెల్లడించారు. వడపోతల పేరుతో 30 లక్షల మంది రైతులకు టోకరా వేశారని షర్మిల మండిపడ్డారు.

2





## వైసీపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి

ప్రజలకు మంచి చేసే పాలన అందించాల్సిన బాధ్యత తమదైతే, ఆ మంచిని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ యంత్రాంగానిదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రులు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతు సంఘం నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రేపు ప్రారంభం కానున్న 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం, 'సుపరిపాలనలో తొలిఅడుగు' వంటి అంశాలపై ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వైసీపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని, ప్రజలకు ఆ విషయాలను వివరించాలని సూచించారు.

**అన్నదాత సుఖీభవతో రైతులకు భారీ సాయం**

తమ ప్రభుత్వం చెప్పిన హామీలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. శనివారం నుంచి 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా అర్హులైన ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20,000 అందిస్తున్నామని చెప్పారు. మొదటి విడతగా, రాష్ట్ర వాటా రూ. 5,000, కేంద్రం వాటా రూ. 2,000 కలిపి మొత్తం రూ. 7,000 జమ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,342.92 కోట్లు విడుదల చేసిందని వివరించారు.

అర్హులైన రైతుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఉండేలా ఎమ్మెల్యేలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా అర్హులు మిగిలిపోతే, 155251 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రైతులకు ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును పార్టీ యంత్రాంగం ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గత ప్రభుత్వం రైతులకు అరకొర సంక్షేమం చేసిందని, పంటల బీమాకు ప్రీమియం చెల్లించకుండా రైతులను నిరాశపరిచిందని విమర్శించారు.

**సంక్షేమం రెండింతలు, ఆనందం రెండింతలు**

గత ప్రభుత్వంతో పోలిస్తే, తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రెండింతలు అందిస్తోందని చంద్రబాబు తెలిపారు. ఈ నెలలోనే సూపర్ సిక్స్ లోని రెండు హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. శనివారం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయడంతో పాటు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000, మంచానికే పరిమితమైన వారికి రూ. 15,000 పింఛను ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని, ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సింది పార్టీ కార్యకర్తలేనని, నిత్యం ప్రజల్లో ఉండాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.

**వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించండి**

కూటమి ప్రభుత్వం సంక్షేమం చేస్తుంటే, కొందరు ఓర్చుకోలేకపోతున్నారని చంద్రబాబు విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు పన్నుతూ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కుట్రల వల్ల రాష్ట్రానికి, ప్రజలకు ఎలాంటి నష్టం జరుగుతుందో ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులను కోరారు.

'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా కోటి కుటుంబాలను కలవడమే కాకుండా, వారి మనసులను కూడా గెలుచుకోవాలని సీఎం సూచించారు. గతంలో మంచిని చెప్పుకోవడంలో విఫలమయ్యామని, ఇప్పుడు అలా జరగకూడదని స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తున్నామని, వారికి నామినేటెడ్ పదవులు ఇస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యకర్తలే ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్త అని, వారే ప్రజల మనసు గెలుచుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# పాయకరావుపేటలో మృతి చెందిన పతి స్థానే సతికి

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### పట్టణంలో కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్లను పంపిణీ చేసిన పట్టణ టిడిపి అధ్యక్షులు యాల్ల వరహాలు బాబు,పార్టీ సీనియర్ నాయకులు, మండల మాజీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు సహా ఎన్డీఏ కూటమి నేతలు

అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :
పట్టణంలో మృతి చెందిన పతి స్థానే సతికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు కొత్తగా ఎంపికైన లబ్ధిదారుల గృహాల చెంతకు వెళ్లి పంపిణీ చేశారు.రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు భర్త పింఛను తీసుకుంటూ చనిపోయిన తదుపరి తన పింఛను అతని భార్యకు తాజాగా మంజూరైన ( స్పౌస్ ) పెన్షన్లు పట్టణ టిడిపి అధ్యక్షులు యాల్ల వరహాలు బాబు,పార్టీ సీనియర్ నాయకులు, మండల మాజీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబుల ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం లబ్ధిదారుల గృహాల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాపట్టణ టిడిపి అధ్యక్షులు యాల్ల వరహాలు బాబు,పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ
దారిద్రరేఖ దిగువన వున్న( బిపిఎల్) ప్రతీ ఒక్క కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు.
ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన పట్ల పెన్షన్ చాలా సంతోషంగా ఉన్నట్లు లబ్ధిదారులు
తెలిపారని టిడిపి నేతలు వరహాలు బాబు చిట్టిబాబు లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ శాఖ అధ్యక్షులు ఆచంట దొర,టిడిపి సీనియర్ నాయకులు గొర్రెల రాజబాబు, మల్లిపెద్ది వెంకట రమణ,పల్లా విలియం కేరి,జురెడ్డి ప్రసాద్, యాళ్ల సన్న, మండల తెలుగు అధ్యక్షులు గొల్లపల్లి నాగు, ఆ పార్టీ నాయకులుమల్లిపెద్ది సతీష్, రాజాన ఆది,చిరుకూరి పేర్రాజు,వేములపూడి అప్పారావు,పిన్నింటి



సూరిబాబు,భజంత్రీల శివ,మంజులూరి దుర్గా ప్రసాద్, ఎమ్మెలి ప్రసాద్, కర్రా శీను,కడియం శివ, గంటా నాని పండు, బూత్ ఇన్చార్జ్ లు, అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు సహా సచివాలయ,వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీ..

కష్టపడి పనిచేసిన వారికి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తనకు కార్యకర్తలే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ చేపడతామని వివరించారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కో-ఆర్డినేటర్లతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. గతంలో తాము చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు చెప్పుకోలేక నష్టపోయామని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ క్యాడర్ కు సూచించారు. ఈ నెలలో అమలు చేయబోతున్న అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో నేతలు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై చంద్రబాబు విమర్శలు గుప్పించారు. వైసీపీ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని, మాజీ సీఎం వైఎస్ జగన్ రైతులను మోసం చేశారని ఆరోపించారు. రైతు భరోసా పేరుతో అన్నదాతలను వంచించారని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో కలిపి మొత్తం రూ.20 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్టు చంద్రబాబు తెలిపారు.

# హైకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన ఒక కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చింది.
ఏం జరిగింది?
గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీజేపీ నాయకుడు కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు.
బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఆ సభలో అన్నారని వెంకటేశ్వర్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు, కేసు విచారణను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు సమర్పించారు. ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణను నిలిపివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఆయనకు అనుకూలంగా నేడు తీర్పు వెలువడింది.



# జీవిత భాగస్వామ్య కొత్త పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు.

అక్షర విజేత కోటనందూరు.
భర్తల వియోగంతో బాధపడుతున్న మహిళలు కళ్ళల్లో ఆనందం చూడాలనే ఉద్దేశ్యముతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా 1లక్ష,9 వేల జీవిత భాగస్వామి పెన్షన్లకు మంజూరు చేసి ఉత్తర్వులు జారీ చేసి ఈరోజు పంపిణీ చేయడానికి అవకాశం కల్పించారని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకటకృష్ణారావు అన్నారు. కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరులో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలతో కోటనందూరు మండల టిడిపి సీనియర్ నాయకులు గాడి రాజబాబు, టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ పోతల సూరిబాబు ఆధ్వర్యంలో 12 మందికి జీవిత భాగస్వామి పెన్షన్లు కృష్ణారావు మరియు కార్యకర్తలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు సౌకర్యం, తల్లికి వందనం పథకాలు మహిళల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు.ఈరోజు మొదటిసారి పెన్షన్లు తీసుకున్న మహిళలు సంతోషంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఎమ్మెల్యే యనమల దివ్య కు యనమల రామకృష్ణుడు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోడపాటి సత్యనారాయణ,చందక శ్రీను, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, గంటా అమ్మాజీ, కొరుప్రోలు రఘునాథ్, దార్ల గోపి, జనసేన నాయకుడు అల్లు రాజబాబు, గాడి ప్రసాద్, నందిక జాన్ విక్టర్,మూరా దేవదానం,కడితి చిన నూకరాజు, నందిక పెద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి....

## -సీఐ చెన్నకేశవరావు.



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా, ఎస్పీ జి. బిందుమాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ శ్రీ హరి రాజు పర్యవేక్షణలో ఈరోజు(శుక్రవారం) కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలంలోని సాయి జూనియర్ కళాశాల మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు తుని రూరల్ సీఐ జి చెన్నకేశవరావు కోటనందూరు నందు సైబర్ నేరాల పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులు, విద్యార్థినులకు సీఐ చెన్నకేశవరావు అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్ ప్రమాదాలు, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వాడకాన్ని తీవ్రంగా నిరాకరించాలని, వాటి జోలికి పోకూడదని హితవు పలికారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకొని విద్యను ముందుకు కొనసాగించాలని జీవితంలో స్థిరపడే మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను నెరవేర్చి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోటనందూరు ఎస్సై టి. రామకృష్ణ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జీకే ఎస్ ఎస్ అప్పారావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 451 వా నాటక శ్రీకృష్ణ తులాభారం పాత్రలో ఆడిన రికార్డు సృష్టించిన చిలకలదోన యం వీరేష్ గౌడ్





అక్షర విజేత మంత్రాలయం
కర్నూలు జిల్లా మంత్రాలయం మండలంలో చిలకలడోన గ్రామ నివసి అయినటువంటి యం. వీరేష్ గౌడ్ నాటక ప్రదర్శనలో 451 నాటక ప్రదర్శన ఆదోని డివిజన్ రికార్డ్ సృష్టించిన యం .వీరేష్ గౌడ్. గుంతకల్ నియోజకవర్గం లో కాచాపురం ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర శ్రీకృష్ణతులాభారం పాత్ర సుభద్ర అర్జునుడు భవాని శంకరం ఈ మూడు పాత్రలో ధరిస్తున్న యం వీరేష్. గౌడ్. సత్యభామగా పాత్ర సుహాసిని నాటక ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాచాపురం గ్రామ ప్రజలు అందరూ సంతోషం వ్యక్తం చేశారు

# ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం

రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల దొంగతనం జరుగుతోందని ఎప్పటి నుంచో అనుమానిస్తున్నామని, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికల్లో కూడా అక్రమాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని ఆయన అన్నారు. ఇది దేశద్రోహం కంటే తక్కువేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదని వ్యాఖ్యానించారు. అధికారులు రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని తేల్చి చెప్పారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఈసీ ఖండించింది. నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇలా రోజూ వచ్చే బెదిరింపులను తాము పట్టించుకోబోమని తెలిపారు. రాహుల్ గాంధీ వంటి నేతల బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని తమ అధికారులకు స్పష్టం చేశామని ఈసీ పేర్కొంది. పారదర్శకంగా పనిచేస్తూ ఆరోపణలను విస్మరించాలని సూచించింది.

## అన్నదాత సుఖీభవ పథకం కేంద్రంతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇవ్వాలి:

"ఇప్పటికే గ్యాస్ సిలిండర్లు సగం మందికే ఇస్తున్నారు... తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు కోత పెట్టారు... ఇప్పుడు సుఖీభవ పేరుతో రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇస్తుందని ఎన్నికల ప్రచారంలో బాబు గారు ఊదరగొట్టారు. కానీ గెలిచాక నాలుక మడతేశారు... కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో ముడిపెట్టారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు పక్కనబెడితే రాష్ట్ర నిధుల నుంచి మీరు ఇచ్చేది రూ.14 వేలు మాత్రమే. ఆనాడు ప్రతిపక్షంలో పెద్ద పెద్ద మాటలు చెప్పారు. కేంద్ర పథకంతో రాష్ట్రానికి ఏం సంబంధం అని మాటల తూటాలు పేల్చారు. కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నప్పుడు మీరు ఇచ్చినట్టు ఎలా చెప్పుకుంటారు అని నాడు ప్రశ్నించారు. రెండూ కలిసే ప్రశ్నే లేదన్నారు. ఆనాడు అన్ని మాటలు చెప్పిన మీరు ఇప్పుడు కేంద్రం నిధులతో ఎందుకు లింక్ పెట్టారు? మీరు ఇస్తామని చెప్పిన రూ.20 వేలలో కేంద్రం వాటాను ఎందుకు కలిపారు? హామీలు ఇచ్చేముందు కేంద్రం వాటాతో కలిపి అని ఎందుకు చెప్పలేదు? కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ పథకం దేశంలో ఉన్న రైతులందరికీ... ఏపీకి మాత్రమే కాదు కదా! దీనికి చంద్రబాబు గారు సమాధానం చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20 వేలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల స్పష్టం చేశారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొడతాం

### ఆదానితో విద్యుత్ ఒప్పందాలు విరమించుకోవాలి- విద్యుత్ ఛార్జీల పెంపును వెంటనే విరమించుకోవాలి

బద్వేల్/నెల్లూరు బ్యూరో : ఆగస్టు 5న ఏడీ కార్యాలయం ముందు నిరసన జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగించినా ప్రజా ఉద్యమం తప్పదని స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ పగలగొడతామని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హెచ్చరించారు. బద్వేల్ పట్టణం స్థానిక జేవీ భవనం నందు విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు , విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు . స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతోమంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే స్థితి వస్తుందన్నారు . విద్యుత్ వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కుగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాయటమే అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మొబైల్ లాంటిదే అని ముందు రీచార్జ్ చేసుకుంటే విద్యుత్ సరఫరా ఉంటుంది లేకపోతే సరఫరా నిలిపివేస్తారని దీంతో మొత్తం చీకటిమయమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ ,సరఫరా సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీంతో విద్యుత్తు చార్జీలపై ఎటువంటి నియంత్రణ ఉండదని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కొనుగోలు చేస్తారన్నారు . విద్యుత్ సరఫరా చేయడం కోసం ఊర్లను, ప్రాంతాలను జిల్లాలను ఒక్కొక్కరు కొనుగోలు చేస్తారని ఒక్కొక్కరు ఒక్కొక్క ధర నిర్ణయిస్తారని ఇటువంటి పరిస్థితి ప్రజలకు, రైతులకు తీవ్రమైన ఆర్థిక పెనుబారంగా మారుతుందని అంతేకాకుండా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తారని వారు ఆవేదం వ్యక్తం .చేశారు విద్యుత్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు . స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని విద్యుత్ సంస్థలలో ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని ఆగస్టు 5న ఏడి కార్యాలయం ముందు నిరసన కార్య క్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలలో ప్రజలు రైతులు భాగస్వామ్యం కావాలని వారు కోరారు ఈ ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు కార్యవర్గ సభ్యులు పివి రమణ ఇమ్మానియేల్ పడిన వెంకటరమణ పెంచలయ్య జి ఎల్ నరసింహ విజయమ్మ పట్టణ నాయకులు నాగరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్-35 యుద్ధ విమానాల కోసం అమెరికాతో చర్చలు జరగలేదు:

ఎఫ్-35 ఐదవ తరం యుద్ధ విమానాల కొనుగోలుపై అమెరికాతో ఎలాంటి అధికారిక చర్చలు జరపలేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు వెళ్లిన సందర్భంగా జారీ చేసిన భారత్-అమెరికా సంయుక్త ప్రకటనలో ఈ అంశంపై సూచనలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్చలు జరగలేదని విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు.కాంగ్రెస్ ఎంపీ బల్వంత్ బస్వంత్ వాంఖడే లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రాతపూర్వక సమాధానంలో మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఎఫ్-35 విమానాల విక్రయంపై అధికారిక ప్రతిపాదన వచ్చిందా అని ఎంపీ ప్రశ్నించగా, "ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక చర్చలు జరగలేదు" అని మంత్రి స్పష్టం చేశారు.ఫిబ్రవరి 13న జారీ చేసిన భారత్-అమెరికా సంయుక్త ప్రకటనలో, ఎఫ్-35 వంటి అధునాతన ఆయుధ వ్యవస్థలు, సముద్ర రక్షణ వ్యవస్థల విడుదలకు సంబంధించిన విధానాన్ని అమెరికా సమీక్షించే అవకాశం ఉందని పేర్కొన్నప్పటికీ, ఆ దిశగా ఎలాంటి సంభాషణలు జరగలేదని మంత్రి వివరించారు.అటు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత ఎగుమతులపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో, భారత్ ఎలాంటి ప్రతీకార చర్యలకు దిగడం లేదని బ్లూమ్‌బెర్గ్ నివేదిక పేర్కొంది. బదులుగా, అమెరికా నుంచి సహజ వాయువు, కమ్యూనికేషన్ సామగ్రి, బంగారం వంటి దిగుమతులను పెంచే దిశగా భారత్ ఆలోచిస్తున్నట్లు నివేదికలో వెల్లడైంది. అయితే, అమెరికా ఎఫ్-35 యుద్ధ విమానాలతో సహా కొత్త రక్షణ కొనుగోళ్లను పరిశీలించడం లేదని స్పష్టం చేసింది.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొడతాం

## ఆదానితో విద్యుత్ ఒప్పందాలు విరమించుకోవాలి- విద్యుత్ ఛార్జీల పెంపును వెంటనే విరమించుకోవాలి

### జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్

అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : ఆగస్టు 5న ఏడీ కార్యాలయం ముందు నిరసన జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగించినా ప్రజా ఉద్యమం తప్పదని స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ పగలగొడతామని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హెచ్చరించారు. బద్వేల్ పట్టణం స్థానిక జేవీ భవనం నందు విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు , విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు . స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతోమంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే స్థితి వస్తుందన్నారు . విద్యుత్ వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కుగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాయటమే అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మొబైల్ లాంటిదే అని ముందు రీచార్జ్ చేసుకుంటే విద్యుత్ సరఫరా ఉంటుంది లేకపోతే సరఫరా నిలిపివేస్తారని దీంతో మొత్తం చీకటిమయమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ ,సరఫరా సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీంతో విద్యుత్తు చార్జీలపై ఎటువంటి నియంత్రణ ఉండదని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కొనుగోలు చేస్తారన్నారు . విద్యుత్ సరఫరా చేయడం కోసం ఊర్లను, ప్రాంతాలను జిల్లాలను ఒక్కొక్కరు కొనుగోలు చేస్తారని ఒక్కొక్కరు ఒక్కొక్క ధర నిర్ణయిస్తారని ఇటువంటి పరిస్థితి ప్రజలకు, రైతులకు తీవ్రమైన ఆర్థిక పెనుబారంగా మారుతుందని అంతేకాకుండా




విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తారని వారు ఆవేదం వ్యక్తం .చేశారు విద్యుత్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు . స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని విద్యుత్ సంస్థలలో ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని ఆగస్టు 5న ఏడి కార్యాలయం ముందు నిరసన కార్య క్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలలో ప్రజలు రైతులు భాగస్వామ్యం కావాలని వారు కోరారు ఈ ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు కార్యవర్గ సభ్యులు పివి రమణ ఇమ్మానియేల్ పడిన వెంకటరమణ పెంచలయ్య జి ఎల్ నరసింహ విజయమ్మ పట్టణ నాయకులు నాగరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం





అక్షర విజేత అమీన్ సాహెబ్ పాలెం
యన్ టి ఆర్ భరోసా పెన్షన్ భారత దేశ చరిత్రలో నిలిచిన నాయకుడు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి వర్యులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు యన్ టి ఆర్ ఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వివిన ప్రతిభావంతులకు వృద్ధులకు అవకాశం కల్పించిన్న నాయకులు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం అమీన్ సాహెబ్ పాలెం గ్రామంలో ఉదయం 6.30 గంటలకు ఇంటి ఇంటి తిరుగుతూ పెన్షన్ పంపిణీ పాల్గొన్న తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణ చంద్ర రావు పంచాయతీ కార్యదర్శి ఇందిరా పాల్గొన్నారు

# పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పత్తిపాటి






అక్షర విజేత చిలకలూరిపేట
మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో వివిధ సచివాలయాల పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, "నందమూరి తారక రామారావు పేరు మీద పెట్టిన ఈ పెన్షన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించబడుతుంది" అని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని చెప్పారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# రాగి పంటపై రైతులకు అవగాహన....

## -వ్యవసాయ శాఖ ఏఈఓ.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం పి కొట్టం రెవిన్యూ కె ఎస్ కొత్తూరు మరియు సంగవాక గ్రామ నాయకులని మరియు గ్రామ రైతులు కలిసి చిరుధాన్యాలు రాగి పంటను సాగు చేయాలని 50% రాయితీపై విత్తనాలను రైతులుకి అందజేస్తామని వ్యవసాయ విస్తరణ అధికారి పి.జగ్గఅప్పరావు ఆర్ఎస్కె సిబ్బంది తెలియజేయడం వలన రైతులు రాగి పంటను సాగు చేయుటకు ఆసక్తి చూపి రెండు రోజుల్లో రైతులు వివరాలు తెలియజేస్తాను అని చెప్పడం జరిగింది .అలాగే రైతులు అందరూ మీ పొలంలో వేసిన ప్రతి పంటను రైతు సేవ కేంద్రం లో తెలియపలిసి పంట నమోదు చేయించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పి.వెంకటరమణ అప్పలనాయుడు మరియు నాగేశ్వరరావు మరియు రైతులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ దరియావలి ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం.

అక్షర విజేత చిలకలూరిపేట
మాజీ మంత్రివర్యులు విడుదల రజిని ఆదేశాల మేరకు 38 వ వార్డు తియ్యగూర అంజిరెడ్డి, బాలకోటి నాయక్ ఆధ్వర్యంలో " బాబు షూరిటీ మోసం గ్యారెంటీ " కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్. దరియా వలి , పాల్గొని ఈ కార్యక్రమానికి విధి విధానాల గురించి ప్రసంగించారు,



# రాములమ్మకునివాళులు అర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణం మర్రి రాజశేఖర్ నగర్ (వేలూరు డొంక) వాస్తవ్యులు రిటైర్డ్ ఉద్యోగి గుడికందుల బాలకోటయ్యసతీమణి రాములమ్మ స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ కౌన్సిలర్ సాతులూరి దేవికుమారి .

# పింఛన్ పంపిణీ కార్యక్రమం



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : భర్త మరణిస్తే భార్యకు (స్పౌజ్ ) పింఛన్ లు అందజేసేందుకు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టింది. ఈ క్రమంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖమంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో మర్రిపాడు మండలంలో కొత్తగా మంజూరైనా 131పింఛన్లు ఆయా గ్రామాలల్లో సచివాలయం సిబ్బందితో కలిసి టిడిపి నాయకులు పింఛన్ పంపిణి చేశారు.మండల కేంద్రంలో ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు శాఖమూరి నారాయణ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాటకొండ వెంకటసుబ్బయ్య, ఆరికట్ల పులయ్య, కన్నెమరకల వెంకటేశ్వర్లు, నాయబ్ రసూల్, చిన్నా జనసేన, గుమ్మా రవీంద్ర రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ సహాయకులు రామ్మోహన్, పంచాయితీ కార్యదర్శి సికిందర్, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు మంచే చేస్తుంది తప్ప..

# మోసం చేయదు : ప్రత్తిపాటి





## - గతంలో పాడిఆవు వంటి ప్రభుత్వాన్ని కాదనుకొని సమస్యలు కొని తెచ్చుకున్నారు: ప్రత్తిపాటి
## - కూటమిప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో ఉంటేనే ప్రజల ఆశలు నెరవేరతాయి : ప్రత్తిపాటి.
## - పట్టణంలోని పలువార్డుల్లో సుపరిపాలనలో తొలిఅడుగులో పాల్గొన్న ప్రత్తిపాటి.

అక్షర విజేత చిలకలూరిపేట
దోపిడీ విధ్వంసం తప్ప, ఐదేళ్లు రాష్ట్రానికి, ప్రజలకు ఏమీ చేయనివారు సిగ్గులేకుండా, ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై బుద్ధిలేని విమర్శలు చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు.
సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి పట్టణంలోని 32, 36, 37 వార్డుల్లో పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలిచ్చిన అర్జీలు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్న అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.
గత పాలకుల దోపిడీ, అవినీతివల్లే పథకాల అమల్లో జాప్యం ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను కూటమిప్రభుత్వమే పరిష్కరించిందన్న ప్రత్తిపాటి, వార్డుల్లో చెత్తసేకరణ, వీధిదీపాల ఏర్పాటు, రోడ్లు.. డ్రైన్ల నిర్మాణం వంటి పనులు ఏడాదినుంచి చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే త్వరలో ఉచితంగా స్థలం కేటాయిస్తుందన్న ప్రత్తిపాటి, టిడ్కో ఇళ్లు పొందిన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు తప్పక మంచే చేస్తుందన్న ప్రత్తిపాటి..ఆర్థిక సమస్యల వల్లే కొన్నిపథకాల అమల్లో జాప్యం జరుగుతోందన్నారు. గతపాలకులు దోపిడీ, అవినీతి ప్రభావం నుంచి రాష్ట్రం బయటపడాలన్నా, ప్రజల జీవితాలు ఆర్థికంగా బాగుపడాలన్నా కూటమిప్రభుత్వమే ఎక్కువ కాలం అధికారంలో ఉండాలని ప్రత్తిపాటి తెలిపారు. తమకోసం ఎవరు బాగా పనిచేశారో...చేస్తున్నారో ప్రజలు చిత్తశుద్ధితో ఆలోచించాలన్నారు. గతంలో కూడా మాయమాటలు నమ్మి పాడిఆవు వంటి ప్రభుత్వాన్ని వద్దనుకొని పెద్ద తప్పుచేశారని, భవిష్యత్ లో అలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా ప్రజలు దూరదృష్టితో నిర్ణయాలు తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. త్వరలో పట్టణంలో నిర్వహించబోయే జాబ్ మేళాను నిరుద్యోగయువత సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి



సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ డి.ఈ రహీమ్ , క్లస్టర్




ఇంచార్జి, యూనిట్ ఇంచార్జి లు, తెలుగు మహిళ నాయకులు, వార్డు కౌన్సిలర్ లు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు , ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు.

అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తేటగుంట పంచాయతీ టి వెంకటాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల ఒకటవ తేదీన చేపట్టే ఎన్టీఆర్ భరోష పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తుని మండలం వాణిజ్య విభాగం అధ్యక్షులు పప్పు నవీన్ ,తుని మండల పార్టీ కోశాధికారి బంధం బుజ్జి, నీటి సంఘం అధ్యక్షులు ఖాతా గోవిందు, పప్పు అప్పారావు పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఈనెల నుండి కొత్తగా మంజూరు చేసిన వితంతు పెన్షన్ లను కూడా ప్రజలకు అందించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఎనమల దివ్య కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన్షన్లను 3000 నుండి 4000 రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. ప్రతి ఇంటి ఆడపడుచుకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు చొప్పున ఉచితంగా అందిస్తున్నారని ప్రజలకు వివరించారు. ఈనెల 15వ తారీకు నుండి స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కూడా అందుబాటులోకి తీసుకు రాబోతున్నారని తెలియజేశారు

## సరైన రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు లేని వాహనదారులకు జరిమానా....

## .-ఎస్సై రామకృష్ణ.

అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు పర్యవేక్షణలో మరియు తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవరావు మార్గదర్శకంలో, కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు ఎస్ఐ టి. రామకృష్ణ మరియు పోలీస్ సిబ్బందిచే ఈరోజు కోటనందూరు సెంటరులో ట్రాఫిక్ తనిఖీలు నిర్వహించబడినవి.తనిఖీల్లో భాగంగా ద్విచక్ర వాహనాలపై సరైన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణించిన వారిపై చర్యలు తీసి, సుమారు 10 మోటార్ వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి జరిమానాలు విధించబడ్డాయి. అలాగే, కార్లపై నల్ల అద్దాలు వినియోగించరాదని, అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించబడినది.ప్రజలందరూ నిబంధనలు పాటించి, సురక్షితంగా ప్రయాణించాలనే లక్ష్యంతో ఈ తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఇకపై కూడా నిరంతరంగా ఈ విధమైన తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.



## పోలవరం నియోజకవర్గంలోని బర్రింకలపాడు గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



అక్షర విజేత జీలుగుమిల్లి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ఒకేసారి పెన్షన్ మొత్తాన్ని పెంచి పంపిణీ చేస్తూ సామాజిక న్యాయం సాధించడంలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. జీలుగుమిల్లి మండలంలో నూతనంగా అర్హత పొందిన 54 స్పౌస్ పెన్షన్లను ప్రకటించామని, బర్రింకలపాడు గ్రామంలో వాటిని లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు.ప్రతి నెలా 1వ తేదీన తెల్లవారుజామునే ఇంటి ముంగిటకు పెన్షన్ అందేలా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు.లబ్ధిదారుల ముఖాల్లో తృప్తి చిరునవ్వు చూడడం తమ పాలక బృందానికి గర్వకారణమని అన్నారు. గ్రామస్తులు తమకు ఇచ్చిన సహకారం, ఆదరణకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## టి.వెంకటాపురం గ్రామంలో ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాలు...



అక్షర విజేత కోటనందూరు.కాకినాడ జిల్లా తుని

నియోజవర్గం తుని మండలం టి వెంకటాపురం గ్రామంలో ఒకటో తారీకు నుండి ఏడవ తారీఖు వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఏ ఎన్ ఎం సూర్య కళ, అంగన్వాడి టీచర్ నాగమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు తుని మండలం టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు పప్పు నవీన్, నీటి సంఘం అధ్యక్షులు కాతా గోవిందు, తుని మండలం కోశాధికారి బంధం బుజ్జి, పప్పు అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి పోషక హరిపదార్థాలను బాలింతలకు, పిల్లలకు అందించాలన్నారు. అనంతరం ఏఎన్ఎం సూర్యకళ మాట్లాడుతూ పిల్లలు బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవాలని అలాగే సీజనల్ గా వస్తున్నటువంటి డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేవిధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భవతులు పోష్టక ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, గర్భవంతులు, మరియు అంగన్వాడి సిబ్బంది హాజరయ్యారు.



## నూతన వధూవరులు జోజి బాబు - సాగరకన్యలను ఆశీర్వదించి,న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



అక్షర విజేత ఉప్పరపాలెం

యడ్లపాడు మండలం ఉప్పరపాలెం గ్రామ వాస్తవ్యులు జొన్నలగడ్డ మరియదాసు కుమారుని వివాహ వేడుక వారి స్వగృహం నందు జరుగుచుండగా వేడుకకు హాజరై నూతన వధూవరులు జోజి బాబు - సాగరకన్య లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

## ఏపిలగుంటలో టీడీపీ నాయకులచే పింఛన్ల పంపిణీ కార్యక్రమం

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :



మర్రిపాడు మండల పరిధిలోని చిలకపాడు సచివాలయము సమీపంలో గల ఏపిలగుంట గ్రామపంచాయతీ నందు తెలుగుదేశం నాయకులు వెంకట నరసయ్య చేతుల మీదుగా నూతన వితంతు పింఛను కంపెనీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం బాధ్యతాయుతమైన పరిపాలనకు శ్రీకారం చుట్టిందని.. కుటుంబంలో వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన ఇంటి యజమాని పింఛన్ను ఆ యజమాని యొక్క భార్యకు వితంతుపించిన రూపంలో తక్షణమే అందించి వారికి ఆర్థిక భరోసాను కల్పించడంలో టిడిపి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసిందని కొనియాడారు.ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమన నారాయణరెడ్డి సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ ఖాజా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## తాటియాకులగూడెం గ్రామంలో నూతన లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసిన గడ్డమణుగూరు. రవికుమార్.

అక్షర విజేత జీలుగుమిల్లి.

ఈ సందర్భంగా గడ్డంమణుగు రవికుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ఒకేసారి పెన్షన్ మొత్తాన్ని పెంచి పంపిణీ చేస్తూ సామాజిక న్యాయం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు తాటియకులగూడెం పంచాయతీలో పదిమందికి నూతన పెన్షన్ రావడం జరిగిందని చెప్పారు పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి పెన్షన్ అందడం జరిగిందని చెప్పారు. ప్రతి నెల 1వ తేదీన తెల్లవారుజామునే ఇంటి ముంగిటకు పెన్షన్ అందేలా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని ఆయన చెప్పారు. గ్రామంలో ఎటువంటి అవసరాలు ఉన్న మాకు తెలియజేయమని అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాంబాబు,రాయి సుబ్బారావు, చిర్రి రాంపండు,అమృతపల్లి రవి, మామిళ్ళ బలరాం. సచివాలయం సిబ్బంది. మరియూ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది



# జగన్ ఆలోచనలు ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఉన్నాయి : ప్రత్తిపాటి

### - విద్వేషం, విధ్వంసం, విచ్చలవిడి దోపిడీ కూడిన జగన్ పాలనను ప్రజలు మరలా భరించడానికి సిద్ధంగా లేరు : ప్రత్తిపాటి,

### - చంద్రబాబు సంక్షేమపథంతో దిక్కుతోచకే వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోంది : ప్రత్తిపాటి









అక్షర విజేత చిలకలూరిపేట

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నతాశయాలు, ఆలోచనలకు తగినట్టుగా చంద్రఉబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వమే సుదీర్ఘకాలం అధికారంలో ఉంటుందని, అప్పుడే పేదల ఆర్థిక ఉన్నతితోపాటు, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.పేదల సేవలో భాగంగా పట్టణంలోని 6, 13 వార్డులతో పాటు, గోవిందాపురం, కమ్మవారిపాలెం గ్రామాల్లో శుక్రవారం ప్రత్తిపాటి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి పేదలతో మాట్లాడి, వారికి పింఛన్లు ఇచ్చిన అనంతరం 6వ వార్డులో విలేకరులతో మాట్లాడారు.

64 లక్షలమందికి రూ.34వేలకోట్ల పింఛన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబే

దేశంలోనే గొప్ప సంక్షేమ ప్రభుత్వంగా కూటమిప్రభుత్వం పేరు గడించిందని ప్రత్తిపాటి చెప్పారు. వివిధ కేటగిరీల్లో కేవలం సామాజిక పింఛన్ల కింద కూటమిప్రభుత్వం ఏటా రూ.34 వేల కోట్లు లబ్ధిదారులకు అందిస్తోందన్నారు. రూ.4వేలు, రూ.6వేలు, రూ.10వేలు, రూ.15వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల కుటుంబాలకు పింఛన్ల పంపిణీ జరుగుతోందన్నారు. చిలకలూరిపేట పట్టణంలోనే రూ.4కోట్లు, రూరల్ ప్రాంతాలు కలిపి సుమారు రూ.10కోట్లవరకు ప్రతినెలా పింఛన్లు అందిస్తున్నామన్నారు. జగన్ హయాంలో భర్తలను పోగొట్టుకున్న భార్యలకు ఆనాడు ప్రభుత్వం ఎలాంటి సాయం చేయలేదన్న ప్రత్తిపాటి, అప్పటినుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో పింఛన్లకు అర్హులైన 1,09,000 మంది వితంతువులకు కూటమిప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందన్నారు. పింఛన్లవల్ల లక్షల కుటుంబాలు సంతోషంగా ముందుకు సాగుతున్నాయన్నారు.

విద్వేషం, విధ్వంసం, విచ్చలవిడి దోపిడీతో కూడిన జగన్ అరాచక పాలనను ప్రజలు మరలా ఎప్పటికీ కోరుకోరుప్రజల ఆలోచనలు, అభిప్రాయాలకు విరుద్ధంగా జగన్ వ్యవహరిస్తున్నారన్న ప్రత్తిపాటి, పరామర్శల ముసుగులో జగన్ కావాలనే శవరాజకీయాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సంక్షేమపథంతో వైసీపికి దిక్కుతోచకే రాష్ట్రంలో కుట్రలు, కుతంత్రాలకు ప్రణాళికలు రచిస్తోందన్నారు. జగన్ ఆలోచనలు.. ప్రవర్తనను భరించిన ప్రజలు విసిగి వేసారిపోయారన్న ప్రత్తిపాటి, వారి ఆలోచనలకు భిన్నంగా వ్యవహరిస్తున్న ఆయన వైఖరిని వారు అంగీకరించడం లేదన్నారు. విద్వేషం, విధ్వంసం.. విచ్చలవిడిదోపిడీయే లక్ష్యంగా సాగించిన జగన్ అరాచక పాలనను మరలా అంగీకరించడానికి ప్రజలు సిద్ధంగా లేరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు , పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్, రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, గౌడ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్లు, క్లస్టర్, యూనిట్ , గ్రామ, వార్డు ప్రెసిడెంట్ సెక్రటరీలు, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# కూటమి ప్రభుత్వం ద్వారా ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి బిజెపి నల్లగౌని విష్ణువర్ధన్ రెడ్డి. టీడీపి పెద్దకడబూర్ రామ కాంత్ రెడ్డి

అక్షర విజేత మంత్రాలయం (పెద్దకడబూరు)
అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి స్థానిక కూటమి నాయకులతో కలిసి పెన్షన్ పంపిణీ చేసిన మన ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి .
ప్రభుత్వానికి ఆర్థిక భారం అయినా పేదలకు మాత్రం పూర్తి స్థాయిలో ఉపయోగపడుతున్న ప్రభుత్వం మన కుటుంబం టిడిపి ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి. మన కూటమి ప్రభుత్వం పెన్షన్ అయితేనేమి సంక్షేమాన్ని అయితేనేమి పేదవారి ఇంటి దగ్గరకే చేరుస్తుంది నరవ రమాకాంత్ రెడ్డి.రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్



ఎన్.విష్ణువర్ధన్ రెడ్డి.పింఛను పంపిణీ కేవలం సంక్షేమం మాత్రమే కాదు ఇది మన ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న బాధ్యత మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న. పై కార్యక్రమంలో బిజెపి మండల నాయకుడు గౌడు,హనుమంతు రెడ్డి, కురువ



మల్లికార్జున, విజయ్,జనసేన మండల నాయకుడు గణేష్, సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయ, నరసప్ప,ఏసేపు,వెంకటేశు రామాంజులు మరియు మండల నాయకులు కార్యకర్తలు ఐ టీడీపీ టిడిపి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2వ తేదీ శనివారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం

**జిల్లా అభివృద్ధిపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి,**

**జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షా**

అక్షరవిజేత., ఏలూరు:–



అభివృద్ధి సమీక్షా కమిటీ(డిడిఆర్ సి) సమావేశం ఆగస్టు 2వ తేదీ శనివారం నిర్వహించనున్నారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఆగస్టు 2వ తేదీ ఉదయం 10 గంటల నుంచి జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగే సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి, ఎంపి, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు పాల్గొంటారు. సమావేశంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉపాధిహామి, ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు, పంచాయితీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి.,తదితర శాఖలు చేపట్టిన పనుల ప్రగతిపై సమీక్షిస్తారు.



## నందవరం లో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దేశాయ్ నెట్వర్క్ అధినేత మరియు బిజెపి మండల నాయకులు గురు రాజ్ దేశాయ్

అక్షర విజేత ఎమ్మిగనూరు (నందవరం)
భారతీయ జనతా పార్టీ జిల్లా అద్యక్షులు శ్రీ రామకృష్ణ ఆదేశాలమేరకు ఈ రొజు నందవరం మండల కేంద్రములో పిన్షన్ లబ్దిదారులకు దేశాయ్ నెట్వర్క్ అదినేత మరియు బిజెపి మండల నాయకులు శ్రీ గురురాజ్ దేశాయ్. పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్. మాట్లాడుచు ప్రతి నెల 1 వ తేదీ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వనికి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు, వాల్మికి నాయకులు తోట పాండు, బిజెపి నాయకులు గువ్వల నారాయణ, ఎస్ సి కాలనీ నాయకులు కె శివ, ముస్లిం మైనారిటీ నాయకులు సుభాన్ మరియు అబ్దుల్, షబ్బీర్, చాకలి హనుమంతు, చాకలి వీరేశ, తలమారి నాగరాజు, ఆదాము, విక్టర్, సాతర్ల దుబ్బన్న పాల్గొన్నారు.

## చంద్ర కొండయ్య ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

అక్షర విజేత కమ్మవారిపాలెం
చిలకలూరిపేట నియోజకవర్గం, రూరల్ మండలం, కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్ర కొండయ్య అనారోగ్య నిమిత్తం, వారింటికి వెళ్లి వారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ...



## ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్,నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ తో ఆత్మీయ అలింగనం....

అక్షరవిజేత,ఆత్మకూరు/నెల్లూరు బ్యూరో : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మరియు ఉదయగిరి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు తోడ్పాటు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం తో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంల93 కంపెనీలతో ఆత్మకూరు ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజ్ లో మెగా జాబ్ మేళా నిర్వహణ కు శుక్రవారం హాజరైన ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్,నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ ను మర్రిపాడు మండలం టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ గౌస్ భాష మర్యాద పూర్వకంగా కలిసి ఆత్మీయ అలింగనం చేసుకొని గౌరవ కరచాలనం అందించి ఆత్మీయంగా పలకరించారు.



## ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు

**కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలిగిరి రవి**

అక్షర విజేత ఎమ్మిగనూరు



ఎమ్మిగనూరులో సబ్ డివిజనల్ డీఎస్పీగా ఎస్ భార్గవి . బుధవారం రోజున చార్జి తీసుకోవడం జరిగింది. అయితే నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం రోజున ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి డిఎస్పి ని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరి కోట బతుకమ్మ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిగిలి రవి మరియు హై కోర్ట్ అడ్వకేట్ కిరణ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు డివిజన్ లో ఎస్సీ ఎస్టీల పైన భౌతిక దాడులు అట్రాసిటీ ఎక్కువగా జరుగుతూ ఉంది. కాబట్టి ఈ ప్రాంతంలో అట్రాసిటీ తగ్గించాలని గ్రామాల్లో ప్రజలను కలిసి ఎస్సి ఎస్టీల పైన భౌతిక దాడులు జరిపితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందో ఎలాంటి శిక్షలు పడతాయో లాంటి ఉదాహరణలు వివరించి వారిని చైతన్య పరచాలని వారు కోరారు.మరియు మహిళల పైన దాడులు అరికట్టాలి అని అలాగే మహిళలకు భద్రత కల్పించాలని గంజాయి నుండి పట్టణాన్ని విముక్తి కల్పించాలని మందుబాబులు ఆకతాయిల నుండి మహిళలకు పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని డి.ఎస్.పి. ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప మరియు యెమ్మిగనూరు టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్ మరియు కదిరి కోట జాన్, కార్తీక్, గోవిందమ్మలు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేద వర్గాల ప్రజలకు ఓ వరం

### శ్రీరాంపురంలో స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేసిన మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్

అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :



అధికార ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఓ వరంలాంటిదని మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు)అన్నారు.రాష్ట్ర హెూం,విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండలంలోని శ్రీరాంపురంలో ఇటీవల దురదృష్టవశాత్తూ మృతి చెందిన భర్త స్థానే భార్యకు మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను శుక్రవారం ఆయన ఎన్డీఏ కూటమి పార్టీల నేతలతో కలిసి లబ్ధిదారుల గృహాలకు వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగామండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ మాట్లాడుతూ దారిద్ర్యరేఖ దిగువన వున్న( బిపిఎల్) ప్రతీ ఒక్క కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల మంజూరు ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన పట్ల పెన్షన్ దారులు చాలా సంతోషంగా ఉన్నట్లు మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికుమార్, కూటమి పార్టీల నాయకులు, బూత్ ఇన్చార్జ్ లు, కార్యకర్తలు సహా సచివాలయ, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మల లలిత నెట్ సెంటర్ ప్రారంభించిన. ఎం.ఈ.ఓ .ఆంజనేయులు






అక్షర విజేత ఎమ్మిగనూరు
ఎమ్మిగనూరు పట్టణమందు ఖాదర్ బేగ్ కాలనీ, నియర్ ఓల్డ్ శారద కమిటీ స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన గుమ్మల లలిత నెట్ సెంటర్ ను స్థానిక ఎంఈఓ ఆంజనేయులు. ప్రారంభించారు. యువత టెక్నాలజీనితోపాటు వారి యొక్క నాలెడ్జ్ ని ఇంప్రూవ్ చేసుకుని ప్రజలకు సర్వీసులు ఇవ్వాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెటర్ ప్రసాద్ ,శావల బాలరాజు, గోపి, మహేష్ ,నాసిక్, సుగాన్, పరమేష్, కేశవ్ , మేకల నరసింహులు,విజయ్, శ్రీరామ్ మరియు స్థానిక యువత పాల్గొనడం జరిగింది.

## నూతన సబ్ డివిజన్ డిఎస్పి. ఎస్. భార్గవి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మిగనూరూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్. ఎం కాసిం .వలి

అక్షర విజేత ఎమ్మిగనూరు



ఎమ్మిగనూరు సబ్ డివిజన్ నూతన డిఎస్పి గా బాధ్యతలు చేపట్టిన భార్గవి మేడం ని మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం కసిం వలి, ఎన్ ఎస్ యుఐ. జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబిసి చైర్మన్ హజరత్ అలీ,నరసప్ప, రఫిక్, తదితరులు.

## ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పెన్షన్లు పేదలకు ఓ వరం

**నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి**

**ఉపమాకలో కూటమి పార్టీల నాయకులతో**

**సోహౌ పెన్షన్ పంపిణీ చేసిన పిఏసిఎస్ చైర్ పర్సన్ బుజ్జి**

అక్షర విజేత నక్కపల్లి, :రాష్ట్రంలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసాస్పౌజ్ పెన్షన్లు పేద ప్రజలకు ఓ వరం లాంటిదని మండల కేంద్రం నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి అన్నారు.రాష్ట్ర హెూం,విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత
ఆదేశాల మేరకు మండలంలోని ఉపమాకలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పెన్షన్లనుశుక్రవారం ఆయన కూటమి పార్టీల నాయకులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలో గల కూటమి పార్టీ శ్రేణులతో కలిసి లబ్ధిదారు గృహాల వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూదారిద్ర్యరేఖ దిగువన వున్న( బిపిఎల్) ప్రతీ ఒక్క కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల మంజూరు ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన పట్ల పెన్షన్ దారులు చాలా సంతోషంగా ఉన్నట్లు పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జితెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు,బూత్ ఇన్చార్జ్ లు, కార్యకర్తలు సహ సచివాలయ,వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# జన హృదయ నేత పిఎంఆర్

## పైడికొండల వర్ధంతి సభలో నేతల నివాళి

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతర కృషి చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మాజీ మంత్రి స్వర్గీయ పైడికొండల మాణిక్యాలరావు జన హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారంటూ పలువురు నేతలు నివాళులర్పించారు. రాష్ట్ర మాజీ మంత్రి బిజెపి రాష్ట్ర నాయకులు స్వర్గీయ పైడికొండల మాణిక్యాలరావు ఐదవ వర్ధంతిని బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఈతకోట సత్యనారాయణ స్మారక వర్తక సంఘం భవనంలో శుక్రవారం నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదపోలు వీరరాఘవులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్ స్వర్గీయ మాణిక్యాలరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈతకోట తాతాజీ మాట్లాడుతూ మంత్రిగా ఎమ్మెల్యేగా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో సుమారు 2600 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులను చేపట్టారన్నారు. ప్రతిష్టకరమైన జాతీయ సాంకేతిక విద్యాసంస్థ (ఎన్ ఐ టి ) ఏర్పాటుకు ఆయన చేసిన కృషి మరువ రానిదని కొనియాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదపోలు వీర రాఘవులు మాట్లాడుతూ సుదీర్ఘకాలం బిజెపి అభివృద్ధికి, నియోజకవర్గ ప్రగతికి స్వర్గీయ మాణిక్యాలరావు చేసిన కృషి ప్రజలు మరువలేరన్నారు. రాజకీయంగా తన అభివృద్ధికి చేయూతినిచ్చారని పేర్కొన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా ఎమ్మెల్యేగా పైడికొండల మాణిక్యాలరావు చేసిన సేవలు ప్రశంసనీయమని నివాళులర్పించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధి పరంగా మాణిక్యాలరావు కు ముందు... మాణిక్యాలరావు హయాంలోనూ అన్న లెక్క వచ్చిందన్నారు. ఆయన మరణం తీరనీ లోటన్నారు. బిజెపి జిల్లా నాయకులు లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ గట్టెం మాణిక్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి నియోజకవర్గ ప్రగతికి మాణిక్యాలరావు చేసిన బహుముఖ కృషి ప్రతి ఒక్కరిలోనూ గుర్తుందన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్గీయ తనకు రాజకీయ గురువు అన్నారు. గట్టెం నవీన్, సింధు నివాళులర్పించారు. ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయినం బాలకృష్ణ, బిజెపి పెంటపాడు మండల అధ్యక్షులు ఇమ్మంది శ్రీనివాస్, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం జగపతి రామయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి లు చిట్యాల రాంబాబు, గరగా ప్రసాద్, ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సత్యనారాయణ,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి, పట్టణ కార్యదర్శి తుమరాడ చిన్నా,కో. కన్వీనర్ రామగాని సత్యనారాయణ,కసిరెడ్డి నాగదుర్గ, మహిళా మోర్చా నాయకురాలు గోకా మహాలక్ష్మి, సన్నిధి లక్ష్మి తులసి,ఓబిసి మోర్చా



జిల్లా కార్యదర్శి మారిశెట్టి నరసింహ మూర్తి,యువమోర్చ జిల్లా నాయకులు పత్స గోపాలకృష్ణ,జామి ప్రవీణ్ మాణిక్యాల రావు కు నివాళులు అర్పించారు.

**వృద్ధాశ్రమంలో అన్నదానం**

అనంతరం పడాల జీవన సంధ్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పైడికొండల విగ్రహం ఏర్పాటు చేయాలి

తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం విశేష కృషి చేసిన స్వర్గీయ మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు విగ్రహం తాడేపల్లిగూడెం పట్టణంలో ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు కార్యకర్తలు కోరారు. ఇప్పటికే ఈ విషయమై స్థానిక శాసనసభ్యులు నాయకులతో చర్చించారని బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, పట్టణ అధ్యక్షుడు దువా శ్రీనివాస్ లు తెలిపారు. దివంగత నేత విగ్రహాన్ని సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పెన్షన్లతో పేద బడుగు బలహీనవర్గాల ముఖాల్లో ఆనందం

### టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్

### నక్కపల్లిలో కూటమి పార్టీల నాయకులతో సోహా పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి నేతవెంకటేష్

అక్షర విజేత నక్కపల్లి, :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ కొత్తగా మంజూరు చేసిన ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పెన్షన్లతో పేద బడుగు బలహీన వర్గాల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత

ఆదేశాల మేరకు మండల కేంద్రం నక్కపల్లి పట్టణంలో శుక్రవారం ఆయన కూటమి పార్టీల నాయకులతో కలిసి కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలో గల కూటమి పార్టీ శ్రేణులతో కలిసి లబ్ధిదారు గృహాలకు వెళ్లి పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ దారిద్ర్యరేఖ దిగువన వున్న( బిపిఎల్) ప్రతీ ఒక్క కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల మంజూరు ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన పట్ల పెన్షన్ దారులు చాలా సంతోషంగా ఉన్నట్లు టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, బూత్ ఇన్చార్జ్ లు, కార్యకర్తలు సహా సచివాలయ, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పార్టీ అభ్యర్థి నీ భారీవిజయానికి కృషి చేయండి.

అక్షరవిజేత,రామకుప్పం

మండల పరిధిలోని మనేంద్రం పంచాయతీ ఎంపిటిసి బై ఎలక్షన్లో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి కూటమినేతలందరూ సమిష్టి కృషితో పనిచేసే భారీ విజయం సాధించాలని కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం బాధ్యులు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ పిఎస్ మునిరత్నం మరియు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ చేరికలు విభాగం అధ్యక్షుడు కడ అడ్వైసింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మణింద్రం ఉప ఎన్నిక పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సంవత్సరకాలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎంపిటీసీ పరిధిలోని ఓటర్లకు వివరించి పార్టీ బలపరిచిన అభ్యర్థి బారి విజయానికి సమిష్టి కృషి చేయాలని ఈ విజయంతో రామకుప్పం మండలం నుండి త్వరలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు భారీ విజయాన్ని కానుకగా ఇవ్వాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునుస్వామి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆనంద రెడ్డి నరసింహులు మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పట్రా నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ చిన్నికృష్ణ ముఖ్య నేతలు సీతాపతి, రామమూర్తి, ఎంపీపీ సులోచనగురప్ప, సింగల్ విండో అద్యక్షుడు మహమ్మద్ రఫీ,కృష్ణ నాయక్, మనోహర్, గజేంద్ర,కామరాజ్ నాయక్, రఘు, జేఈ , జయశంకర్, నాగభూషణం,రవి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, నవీన్, వెంకటరమణ, మంజునాథ్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, చంద్రారెడ్డి, అవినాష్ రెడ్డి మహిళా ముఖ్య నేతలు అలివేలు మంగమ్మ ,పద్మమ్మ, రాణమ్మ, గీత పెద్ద ఎత్తున తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### అగిరిపల్లి మండలంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి

అక్షరవిజేత.,అగిరిపల్లి:–

ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందించడమే కూటమి లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులను పెన్షన్ వస్తుందా, ఒకటవ తేదీని ఇంటికి వచ్చి పెన్షన్ ఇస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం వచ్చిందా అని ప్రతీ ఇంటికీ వెళ్లి మహిళలను మంత్రి అడిగారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలోనే ప్రజలకు కనిపించి, తరవాత ప్రజలకు కనిపించని నేతను తాను కానని, ఎప్పుడూ ప్రజల సంక్షేమం, వారి సమస్యల గురించే ఆలోచిస్తూ ఉంటానన్నారు. తమకు అఖండ మెజారిటీని అందించిన ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలు తమకు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలను వారి వద్దకే వచ్చి, అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు పయనింప చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల క్షేమం, రాష్ట్రాభివృద్ధి గురించే ఎప్పుడూ ముఖ్యమంత్రి ఆలోచిస్తూ ఉంటారని, మంత్రులు, ఎమ్మెల్యేలకు కూడా అదే విషయాన్నీ పదే పదే



చెబుతూఉంటారన్నారు. అగిరిపల్లి మండలంలో ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి పార్థసారధి హామీ ఇచ్చారు.

మంత్రి వెంట వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జోరుగా పింఛన్లు పంపిణి.



అక్షరవిజేత మాడుగుల

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ శాసన సభ్యుడు బండారుసత్యనారాయణ మూర్తి.ఆదేశాలతో మండలం లొ అన్ని గ్రామాల్లో జోరుగా హుషారుగా నిర్వహించారు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని శుక్రవారం తెల్లవారు జాము నుండి కూటమి నాయకుల సహాయంతో సచివాలయ సిబ్బంది పించన్లు పంపిణి చేసారు. అయా గ్రామాల్లో వున్న కూటమి నాయకులు చేతులు ఈ కార్యక్రమం జరిగింది.మండలం లొ ఒమ్మలి గ్రామంలో టీడీపీ మండలధ్యక్షుడు నందారపు సన్యాసిరావు. చేతులు మీదుగా అలాగే గాదిరాయి గ్రామంలో పెద్దేరు ప్రాజెక్ట్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు. చేతులు మీదుగా. మాడుగుల లొ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు. టీడీపీ మండల కార్యదర్శి పుప్పాల రమేష్. జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్. కోపరేటివ్ చైర్ పర్సన్ కొట్నాల త్రినాదరావు. టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మి నారాయణ.ల చేతులు మీదుగా అలాగే వాడపాడు లొ జనసేన మండలధ్యక్షుడు గట్రెడ్డి శివాజి. చేతులు మీదుగా చింతలూరు లొ బీజేపీ మండలధ్యక్షుడు మెలిపాక స్వామి.చేతులు మీదుగా పింఛన్లు పంపిణీ చేసారు. అలాగే ఆయా గ్రామాల్లో కొత్తగా మంజూరైన 178 స్పౌజ్ పింఛన్లు పంపిణి చేసినట్టు ఎంపీడీఓ కొంకి అప్పారావు. తెలిపారు ఈ కార్యక్రమంలొ గ్రామ సర్పంచులు.ఎంపీటీసీ లు సహకార సంఘాల చైర్ పర్సన్లు. క్లస్టర్ ఇంచార్జి లు యూనిట్ మరియు బూత్ ఇంచార్జి లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

### ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష పింఛన్లను అందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్త స్పౌజ్ పింఛన్ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన లక్ష స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో 533 స్పౌస్ పెన్షన్లను అందించామని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు రాష్ట్రాన్ని ప్రగతి బాటలో తీసుకు వెళుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పేదవారికి అండగా నిలుస్తుంది అన్నారు.

ప్రజలు ప్రభుత్వం చేస్తున్న పనులను గుర్తించి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. తాడేపల్లిగూడెం జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీ వర్తనపల్లి కాశి, పెంటపాడు మండల అధ్యక్షులు శ్రీ పుల్ల బాబి, శ్రీ పాలూరి వెంకటేశ్వరరావు, శ్రీ అడబాల నారాయణమూర్తి, శ్రీ నీలపాల దినేష్ కుమార్, శ్రీ చేపల రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీమతి ముద్దాల లక్ష్మీ ప్రసన్న, శ్రీ కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి, శ్రీ కామిశెట్టి శ్రీనివాస్, శ్రీ నల్లమిల్లి గోపిరెడ్డి, శ్రీ రుద్ర రమేష్, శ్రీమతి పైబోయిన వైదేహి, శ్రీ కోటా శ్రీరామ్, శ్రీ సోమా శంకరం, నలగంచు రాంబాబు, శ్రీ సందాక రమణ, కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పాయకరావుపేటలో ఘనంగా వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి జన్మదిన వేడుకలు

## -వైసీపీ నేత సాయి పుట్టినరోజు కేక్ కట్ చేసిన మండల వైసిపి అధ్యక్షులు గెద్దమూరి శ్రీనివాసరావు

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
వైసిపి సీనియర్ నాయకులు,ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా జన్మదిన వేడుకలు మండల వైసిపి అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, జడ్పిటిసి లంక సూరిబాబు ల ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు అభిమానగణం మధ్య ఇక్కడి వై జంక్షన్ వద్ద గల ఆయన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అభిమాన నేత దగ్గుపల్లి సాయి పుట్టినరోజు కేక్ ను అశేషంగా హాజరైన బందుగణం, హితులు,సన్నిహితులు స్నేహితులు, శ్రేయోభిలాషులు సహా అభిమానుల నడుమ మండల వైసిపి అధ్యక్షులు అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి సాయిబాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తర్వాత అక్కడకు



విచ్చేసిన పార్టీ శ్రేణులు అభిమానులకు మిఠాయిలు పంచారు.అనంతరం మండల వైసిపి అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, జడ్పిటిసి లంక సూరిబాబు సహా పార్టీ శ్రేణులతో కలిసిఇక్కడ గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి) లో రోగులకు పాలు,పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి మహిళ విభాగం కార్యదర్శి కే.సుందరి లత,పట్టణ శాఖ అధ్యక్షులు



ధనిశెట్టి బాబీ, ఎంపీటీసీ కొంతం నరేష్, అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దోమాడ సుందర రావు, ఆ పార్టీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మహిళ విభాగం ప్రతినిధులు,అనుబంధ విభాగాల సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి..




అక్షర విజేత మాడుగుల
మహిళలంతా ఆర్థికంగా ఎదగాలని మానససంస్థ సీఈఓ వి పరమేశ్వరరావు. అన్నారు మాడుగులలో మానస మహాలక్ష్మి సంస్థ కార్యాలయం లొ శుక్రవారం 25వ వార్షికోత్సవ వేడుకలు. సంఘ చైర్మన్ పడాల అమ్మాజి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. గడిచిన 25 సంవత్సరాల కాలంలో సంఘం పొదుపుని ఒక ఉద్యమంల ప్రారంభించి మహిళలను పొదుపు వైపు నడిపించి వారి ఆర్థిక అవసరాలకు. ఉపయోగపడుతు వారి చేత పొదుపు చేయించి వారి యొక్క దినచర్యలో పొదుపు ఒక భాగంగా ఏర్పడే విధంగా మహిళలకు శిక్షణలు ఇస్తూ అవగాహన సదస్సులు జరిపించి మూడు మండలాల మహిళలకు పొదుపు ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి చెందడం వంటి విషయాలనుసమావేశం లొ చర్చించారు ఈ సందర్భంగా సీఈవో పరమేశ్వర రావు. మాట్లాడుతూ మూడు మండలాల్లో తమ సంస్థ సేవలు అందించడం జరుగుతుందన్నారు.ఎంతో మంది మహిళలు పొదుపు చేయడం ద్వారా ఆర్థికాభివృద్ధి చెందారని తెలిపారు. సంఘం లొ ఉన్న ప్రతి మహిళకు సాంఘిక సామాజిక ఆర్థిక విషయాల్లో అవగాహన సదస్సులు సంఘం ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు కలిపించడం జరిగిందన్నారు. బీమా సౌకర్యం కల్పించడం, వారి వారి దయనంద జీవితంలో అవసరమయ్యే కుటుంబ అవసరాలకి సంఘం ఎంతగానో సహాయ పడుతుందన్నారు. ఇందుకు సంఘం యొక్క డైరెక్టర్లు లీడర్ లు సభ్యులు కూడా పూర్తి సహకారాలు అందించడం సంఘానికి ఒక బలోపేతంగా నిలవడం జరిగిందన్నారు
ఏ సంఘమైన సరే మనం కరెక్ట్ గా పనిచేసిన రోజు సమాజమే ఆ సంఘానికి పునాదులవుతారని చెప్పారు ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు మాధవి, సత్యవతి, భవాని, మరియు సంతోషి అలాగే గ్రూప్ లీడర్లు, సభ్యులు మరియు సంఘ సిబ్బంది పద్మ, మౌనిక, దేవి, నాగమణి, మరియు విజయ తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శలు: వాస్తవమా, రాజకీయమా?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థను "డెడ్ ఎకానమీ"గా పేర్కొనడం అంతర్జాతీయ రాజకీయ వేదికపై తీవ్రంగా చర్చనీయాంశమైంది. ప్రపంచ ఆర్థిక రంగంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 5 ట్రిలియన్ డాలర్ల జీడీపీ లక్ష్యంతో దూసుకుపోతున్న భారత్‌ను ఇలా అవమానకరంగా వ్యాఖ్యానించడం ట్రంప్ రాజకీయ వైఖరిని, అమెరికా-భారత్ సంబంధాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ వ్యాఖ్యల వెనుక ఆధారాలు, ఉద్దేశ్యాలు, వాటి పరిణామాలను విశ్లేషించడం అవసరం.

**ట్రంప్ వ్యాఖ్యల వెనుక ఆధారాలు ఏమిటి?**

ట్రంప్ భారత్‌ను "డెడ్ ఎకానమీ"గా విమర్శిస్తూ ఎటువంటి ఆధారాలను సమర్పించలేదని విశ్లేషకులు గుర్తిస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 2024-25లో 7 శాతం వృద్ధి రేటును అంచనా వేస్తూ, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) లాంటి సంస్థలు సానుకూల దృక్పథాన్ని వ్యక్తం చేశాయి. భారత్‌లో విదేశీ పెట్టుబడులు 2024లో 600 బిలియన్ డాలర్లకు చేరాయి, డిజిటల్ ఎకానమీ 200 బిలియన్ డాలర్లను దాటింది. ఈ సంఖ్యలు భారత ఆర్థిక వ్యవస్థ బలంగా, డైనమిక్‌గా ఉందని సూచిస్తాయి. అయితే, ట్రంప్ ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా, భారత్‌పై 25 శాతం సుంకాలు విధిస్తూ, రష్యాతో వాణిజ్య సంబంధాలను విమర్శిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇది ఆర్థిక వాస్తవాల కంటే రాజకీయ ఒత్తిడి వ్యూహంగా కనిపిస్తోంది.

**రాజకీయ ఉద్దేశ్యాలు:**

ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా ఆర్థిక రాజకీయాల్లో "అమెరికా ఫస్ట్" విధానం యొక్క ప్రతిబింబంగా కనిపిస్తాయి. భారత్‌తో వాణిజ్య లోటును తగ్గించాలనే లక్ష్యంతో, అమెరికన్ వస్తువులకు భారత మార్కెట్‌ను మరింత తెరవాలని ట్రంప్ ఒత్తిడి చేస్తున్నారు. 2018లో భారత ఉక్కు, అల్యూమినియంపై సుంకాలు విధించినప్పుడు కూడా ఇలాంటి వ్యూహాన్నే అనుసరించారు. అయితే, భారత్ ప్రతీకార సుంకాలతో స్పందించి, సమతుల్యతను చూపించింది. ఈసారి, రష్యా-భారత్ వాణిజ్య సంబంధాలను లక్ష్యంగా చేసుకుని, ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత కంపెనీలపై ఆంక్షలు విధించడం ద్వారా ట్రంప్ ఒత్తిడిని పెంచారు. ఈ చర్యలు భారత్‌ను రాజకీయంగా, ఆర్థికంగా ఒత్తిడిలోకి నెట్టి, అమెరికాతో వాణిజ్య ఒప్పందాలకు లొంగమని బలవంతం చేయడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తాయి.

**అంతర్జాతీయ వేదికపై ట్రంప్ కామెంట్స్ భారత్‌పై ప్రభావం:**

ట్రంప్ వ్యాఖ్యలు భారత్‌కు అవమానకరమైనవి మాత్రమే కాక, అంతర్జాతీయ రాజకీయ సంబంధాలను సంక్లిష్టం చేస్తాయి. భారత్, అమెరికా మధ్య రక్షణ, సాంకేతిక, వాణిజ్య రంగాల్లో బలమైన సహకారం ఉంది. ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ కీలక భాగస్వామిగా ఉంది. ఇలాంటి సమయంలో,ట్రంప్ మిత్ర దేశాన్ని బహిరంగంగా కించపరచడం అమెరికా విదేశాంగ విధానంలో



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

స్వీయ-విధ్వంసక ధోరణిని సూచిస్తుంది. భారత విశ్లేషకులు ట్రంప్ చర్యలు అమెరికా-భారత్ సంబంధాలను దెబ్బతీస్తాయని, భారత్‌ను చైనా, రష్యా లాంటి దేశాలతో మరింత సన్నిహిత సంబంధాల వైపు నెట్టవచ్చని హెచ్చరిస్తున్నారు.

**ట్రంప్ క్షమాపణలు అవసరమా?**

ఋ

ట్రంప్ వ్యాఖ్యలు ఆధారాలు లేని, రాజకీయ ప్రేరితమైనవిగా కనిపిస్తాయి కాబట్టి, భారత్‌కు క్షమాపణ చెప్పాలనే డిమాండ్ భారత వైపు నుండి రావటం సహజం. అయితే, ట్రంప్ గత చరిత్రను పరిశీలిస్తే, ఆయన ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పడం అరుదు. 2019లో భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతలపై మధ్యవర్తిత్వం చేస్తానని చెప్పినప్పుడు కూడా, భారత్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గలేదు. ఈ నేపథ్యంలో, క్షమాపణ ఆశించడం కంటే, భారత్ దౌత్యపరంగా గట్టిగా స్పందించడం అవసరం. భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ ఇప్పటికే అమెరికా సుంకాలపై సమీక్షిస్తున్నట్లు ప్రకటించింది, ఇది సరైన దిశలో అడుగు.

**భారత్ స్పందన ఎలా ఉండాలి?**

భారత్‌కు రెండు మార్గాలు ఉన్నాయి: దౌత్యపరంగా అమెరికాతో చర్చలు జరపడం లేదా ప్రతీకార చర్యలతో స్పందించడం. చరిత్రను గమనిస్తే, 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను ధైర్యంగా ఎదుర్కొన్న భారత్, ఈసారి కూడా సమతుల్య వైఖరిని అవలంబించవచ్చు. అమెరికన్ ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు విధించడం, రష్యా, చైనా, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం ద్వారా భారత్ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని ప్రదర్శించవచ్చు. అంతర్జాతీయ మీడియా వేదికలపై భారత ఆర్థిక వృద్ధి గణాంకాలను బలంగా వినిపించడం కూడా అవసరం.

చివరిగా... ట్రంప్ "డెడ్ ఎకానమీ" వ్యాఖ్య ఆధారరహితమైన, రాజకీయ ఉద్దేశ్యంతో చేసినదిగా కనిపిస్తుంది. ఇది భారత్‌కు అవమానకరమే కాదు, అమెరికా-భారత్ సంబంధాలకు హానికరం. ట్రంప్ క్షమాపణ చెప్పడం ఆశించడం కంటే, భారత్ తన ఆర్థిక బలం, దౌత్య శక్తితో స్పందించాలి. ప్రపంచ ఆర్థిక వేదికపై భారత్ యొక్క ఆవిర్భావం ఆపలేనిది, ట్రంప్ లాంటి విమర్శలు దానిని ఆపలేవు. ఈ సందర్భంలో, భారత్ తన స్వాభిమానాన్ని, ఆర్థిక స్థిరత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి.

# బి.ఎస్ ఎన్ ఎల్ - సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ కేవలం రూపాయికే



అక్షరవిజేత,గుంటూరు :
బి.యస్.యన్.యల్ సరికొత్త ఫ్రీడం ప్లాన్, కేవలం రూ.1 తో 30 రోజుల వ్యాలిడిటి, అపరిమిత కాలింగ్, రోజుకి 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజిలు మరియు ఉచిత సిం కార్డు ఇవ్వబడుతుందని, ఎం.యన్.పి. వినియోగదారులకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని, కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బి.యస్.యన్.యల్) గుంటూరు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ సప్పరపు శ్రీధర్ ఒక ప్రకటన లో తెలియచేశారు. సిమ్ కార్డు కావలసిన వారు దగ్గరలోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా కోరారు.

# అరట్లకోటలో స్పౌజ్ పెన్షన్ల పంపిణీ



అక్షరవిజేత,పాయకరావుపేట.
పాయకరావుపేట మండలం అరట్లకోట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ గ్రామ అధ్యక్షుడు కట్టా శ్రీను, జనసేన గ్రామ అధ్యక్షుడు తుమ్మల గణేష్, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలు క్షేమంగా, సుఖంగా ఉన్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ రమేష్, సచివాలయ ఉద్యోగులు, అంగనవాడీ టీచర్లు, టీడీపీ సీనియర్ నాయకుడు తుమ్మల బాబ్జీ, జనసేన సీనియర్ నాయకులు గర్లంక నానాజీ, కుందూరు కుమార్, చిట్టిపాళ్ల దొర తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన నరసరావు పేట డీఎస్పీకి ఘన సన్మానం.









అక్షర విజేత పల్నాడు జిల్లా
మీరు భావితరాలకు ఆదర్శం – మీ సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం." అనే సంకల్పంతో, పోలీస్ శాఖలో దీర్ఘకాలం పాటు సేవలందించి ది.(31.07.2025) ఉద్యోగ విరమణ పొందిన నరసరావు పేట డీఎస్పీ కె.నాగేశ్వర రావు ని సత్కరించడం జరిగింది. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ సన్మాన కార్యక్రమం జరగగా, జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు, ఐపిఎస్ పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి, సేవల పట్ల గౌరవాన్ని తెలిపి, ఉద్యోగ విరమణ పొందిన డీఎస్పీ సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ :- గతంలో ఉన్న నక్సలిజం, రవాణా సౌకర్యాల కొరత, ఇతర సవాళ్ల మధ్య ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించారని తెలిపారు. ఈ సేవల వెనుక కుటుంబ సభ్యుల త్యాగం, సహకారం ఎంతో ఉంది అని అభినందించారు."మీరు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయి. దేవుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, మీ శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నాను" అని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పీ జె వి సంతోష్ , ఏఆర్ అడిషనల్ ఎస్పీ వి. సత్తి రాజు , ఏ ఆర్ డి.ఎస్.పి మహాత్మా గాంధీ రెడ్డి , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పియమ్.వెంకట రమణ , ఇతర పోలీసు అధికారులు మరియు పల్నాడు జిల్లాపోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ . మాణిక్యాల రావు పోలీసు సిబ్బంది హాజరు అయినారు.

# ఈనెల 25వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ

## -పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్, రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ల సూచనల మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలతో రాష్ట్ర పౌరసరఫల సంస్థ ఆధ్వర్యంలోఈనెల 25వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ చేపడతారని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్,రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ త్వరలో పంపిణీ చేయనున్న రేషన్ కార్డులపై గత ప్రభుత్వ పాలకుల మాదిరిగా రాజకీయ నాయకుల ఫోటోలు వుండవని అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దరిద్రియ రేఖ ( బిపిఎల్) దిగువన ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి కొత్తగా అత్యంత ఆధునీకరణతో ఏటీఎం కార్డులు మాదిరిగా కనిపించే రేషన్ కార్డులను రాష్ట్ర ప్రజలకు అందజేస్తారనిరాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్,రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నిమ్జ్ భూసేకరణ , మౌలిక వసతుల ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష..

## -జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

సంగారెడ్డి)

భూసేకరణను వేగవంతం చేసి పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు జహీరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ నిమ్జ్ పరిధిలో భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర క్యాంపు కార్యాలయము లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.డి. మధురి, ఎస్ డి సి ఎల్ ఎ నిమ్జ్ కార్యాలయం తరపున, జహీరాబాద్ ఆర్ డి ఓ పి.రామ్ రెడ్డి, టీ జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ రథన్ రాథోడ్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో టీ జి రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టీ జి ఐ ఐ సి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ ఐ సి డి సి నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహించనున్న స్పెషల్ పర్పస్ వెహికల్ ( ఎస్ పి వి ) , అనగా ప్రత్యేక ప్రయోజనం కొరకు భూమిని కేటాయించేందుకు సమీక్షించారు. ఈ సందర్భముగా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ఉన్న ఎన్ ఐ సి డి సి కార్యాలయం ద్వారా పారిశ్రామిక కారిడార్‌ల అభివృద్ధి కోసం ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ భాగస్వామిగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు . ఇప్పటికే రాష్ట్ర సంస్థ టీ జి ఐ ఐ సి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. టీ జి ఐ ఐ సి ఆధ్వర్యంలో అవసరమైన భూమిని నిసీడీసీ కి అప్పగించిన, తర్వాత కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులను మంజూరు చేయనుందని తెలిపారు . పారిశ్రామిక కారిడార్ లో రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అనంతరం పరిశ్రమలకు భూములను లీజుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. 2016 ప్రాంతంలో రెండు దశలుగా నిర్వహించిన భూసేకరణ ప్రక్రియలో మొదటి దశకు



చెందిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయనుందన్నారు . మొత్తం 12,635 ఎకరాల భూమిని ఝరాసంఘం , న్యాల్కల్ మండలాల్లోని 17 గ్రామాల్లో సేకరించాల్సి ఉండగా, ఇప్పటివరకు దాదాపు 6790 ఎకరాల భూసేకరణ పూర్తయ్యిందని కలెక్టర్ తెలిపారు . ఈ సమావేశంలో నిమ్స్ డి టి ఆనంద్ కుమార్ ,కలెక్టరేట్ జి సెక్షన్ సూపరిండెంట్ రసియా బేగం తదితర అధికారులు పాల్గొన్నారు.

# హద్నూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ





న్యాల్కల్)

హద్నూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేసి పునాదులకు ముగ్గులు వేయడం జరిగింది శుక్రవారం గ్రామం లో భూమి పూజ కార్యక్రమంలో న్యాల్కల్ ఎంపిడిఓ శ్రీనివాస్ సెక్రటరీ దన్ రాజ్ ఆధ్యర్యంలో ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు, మహిళలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టి జానహిత పాదయాత్ర కార్యక్రమానికి తరలివెల్లిన పార్టీ శ్రేణులు



రాయికోడ్)



ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఆందోల్ నియోజక వర్గంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర కార్యక్రమానికి రాయికోడ్ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, తరలివెళ్లారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సిములు,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, సీనియర్ నాయకులు బస్వరాజ్ పాటిల్, మండల కాంగ్రెస్ పార్టి ఉపాధ్యక్షులు మహంకాళి,మాజీ యువత అధ్యక్షులు అవుసలి ప్రభాకర్, యువత అధ్యక్షులు విదర్శన్ రెడ్డి, కేదార్నాథ్ పాటిల్,మొహమ్మద్ రఫిక్ మియా,జంబ్గి నవీన్, పలు గ్రామాల పార్టి అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర కు బయలుదేరిన జంబ్గి(కె) కాంగ్రెస్ పార్టి నాయకులు

రాయికోడ్)

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని జంబ్గి కె గ్రామం నుండి శుక్రవారం నాడు ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ నేతృత్వం లో రాష్ట్ర మంత్రి వర్యులు దామోదర్ రాజానర్సింహా ఆదేశాల మేరకు గ్రామ పార్టి అధ్యక్షులు మాజీ సర్పంచ్ నవీన్ ఆధ్వర్యంలో జోగిపేట జానహిత పాదయాత్ర కార్యక్రమంకు గ్రామ పార్టి కార్యకర్తలతో కలిసి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టి అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమూల్యమైన వరం: సీడీపీఓ సుజాత

## -లింగాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

నారాయణఖేడ్)



తల్లిపాలు శిశువులకు ఆరోగ్యానికి మూలాధారం అని సీడీపీఓ సుజాత అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని లింగాపూర్ అంగన్వాడీ సెంటర్%-%2 లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తొలి ఆరు నెలలపాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అవి శిశువుల రోగనిరోధక శక్తిని పెంచేంతటివిగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తరని, ఏసీడీపీఓ సుశీల, గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగలక్ష్మి, డి. అరవింద్, ఏఎన్ఎం శాంత, అంగన్వాడీ టీచర్లు జట్ల ఇందిర, విజయ, ఆశా కార్యకర్తలు లక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు శిశు పోషణకు అనుసరించాల్సిన చర్యలపై సమాచారం అందించారు. కార్యక్రమాన్ని తల్లులు ఆసక్తిగా ఆలకించారు.

# కస్తూరిబా బాలికల విద్యాలయంలో డిజిటల్ తరగతులు

సదాశివ పేట)



సదాశివపేట పట్టణంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు. ఖాన్ అకాడమీ రూపొందించిన డిజిటల్ పాఠ్యాంశాలు చాలా బాగున్నాయని, ప్రత్యేకంగా గణితం,జీవశాస్త్రం,భౌతిక శాస్త్రం పాఠ్యాంశాలుఐఐటీ,జేఈఈ,ఎంసెట్ స్థాయిలో సమస్యలు కష్టం అనిపించకుండా వాటిని చాలా సులభంగా అర్థం అయ్యేలా వీడియోలు ఉన్నాయని విద్యార్థినులు తెలియజేశారని అన్నారు. తరగతి వారిగా అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించి చాలా రోజులుగా పాఠశాలకు రాని విద్యార్థినులకు తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడాలని తెలుపడం జరిగిందని, ప్రతిరోజు డీ.ఎస్.ఈ-ఎఫ్.ఆర్.ఎస్ యాప్ లో విద్యార్థినుల అటెండెన్స్ తరగతి టీచర్స్ తీసుకోవాలని,వంటశాలను పరిశీలించి, మెన్యూ ప్రకారం విద్యార్థినులకు రుచికరమైన భోజనం వడ్డించాలని తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కేజీబివి ఎస్.ఓ లలిత, సిఆర్పి రాజేశ్వర్,పి.జి-సిఆర్టిలు మరియు సిఆర్టిలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు.

# చదరంగంలో విజేత విజయ్ కుమార్

జహీరాబాద్)



జహీరాబాద్ నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చింతల్ విజయ్ కుమార్ జిల్లా స్థాయిలో నిర్వహించిన చదరంగం పోటీలో విజేతగా నిలిచినందుకు గాను శుక్రవారం ఆ శాఖ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఒక ప్రముఖ సంస్థ జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించగా విజయకుమార్ పోటీలో పాల్గొని విజేత గా నిలిచారు. చిన్ననాటి నుండి చదరంగం పట్ల ఆసక్తి ఉండడంతో తాను ఈ పోటీలో పాల్గొని విజయం సాధించినట్లు వివరించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయకుమార్ విజేతగా నిలవడం పట్ల డిప్యూటీ ఇ ఇ లు జనార్దన్ రావు, రాజ్యలక్ష్మి, సుజాత, ఎ ఇలు జానకిరామ్, శ్రీనివాస్, రవీందర్, లలిత, జగన్నాథ్, పాండు, కార్తీక్, తేజశ్రీ, శ్రీలత, అలేఖ్య, సాయి కృష్ణ, సూపరింటెండెంట్ వెంకటరెడ్డి, అనిల్, గంగాధర్, చందన, లావణ్య, గిరి, శంకరయ్య, రామారావు, శంకర్, శివరాజ్, బషీర్, రఘు యెన్నం, జహీర్, అనిరుధ్ తదితరులు అభినందనలు తెలిపారు

# నూతన కీసర సిఐ ని కలిసిన టి.ఎల్.పి.సి కమిటీ సభ్యులు



కీసర న్యూస్

టి.ఎల్.పి.సి కమిటీ సభ్యులు నూతనంగా కీసర సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు సి.ఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలవకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్ ను పూర్తిస్థాయిలో అమలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎల్ పి సి ప్రెసిడెంట్ జి ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ ఏ నరేష్,గౌరవ అధ్యక్షుడు రాబిన్ మోజెస్, ట్రెజరర్ కే సందీప్,కమిటీ మెంబర్ జి జాషువా పాల్గొన్నారు.

# పాంపాడ్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ మానయ్య





రాయికోడ్)

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని పాంపాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలను గురువారం నాడు మండల విద్యాధికారి మానయ్య ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేసి విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థుల నమోదు,హాజరు శాతం పెంచాలని అన్నారు. అనంతరం ఎంఈఓ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంగీత శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌజన్య, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాజమల్లయ్య,విజయ్,రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,సిఆర్పి దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఝరాసంగం)

మైకేల్ మాదిగ ఝరాసంగం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో రాయికోటి నర్సింములు విహెచ్పిఎస్ జిల్లా నాయకులు సమన్వయంతో ఝరాసంగం మండలం కేంద్రంగా ఏర్పాటు చేసిన ఆత్మ గౌరవ పతాక ఆవిర్భావ వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన అబ్రహం మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు, ఉల్లాస మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ లు మాట్లాడుతూ సామాజిక న్యాయం పునాదిగా ముప్పై ఏళ్ల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించి మాదిగ జాతి ఆత్మ గౌరవ ప్రతీకగా భారతీయ సమాజంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు నిలిచిపోయారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో సైతం ఉద్యమం నడిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మాత్రమే దక్కిందని అన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించిన ఘనత ఒక్క ఎమ్మార్పీఎస్ దేనని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిరక్షణ ఉద్యమం చేసి చట్టాన్ని కాపాడిందన్నారు. ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బు పిల్లల ఉద్యమం చేసి దేశవ్యాప్త ఆరోగ్యశ్రీ పథకం రావడానికి స్ఫూర్తి నిచ్చిందని అన్నారు. వృద్ధులు వికలాంగులు వితంతువులు పెన్షన్లు పెరగడానికి ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమ ఫలితం అన్నారు. ఆకలి కేకల ఉద్యమ యాత్రతో రేషన్ బియ్యం పెంపు జరిగిందన్నారు. అమరవీరుల తల్లుల కడుపుకోత ఉద్యమంతో అమరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేసిందని అన్నారు. ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు నిరంతరం చేసి సమాజంలోని అన్ని వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్ నిలిచిందని అన్నారు. వివిధ పార్టీ ల అధ్యక్షులను సన్మానించారు. వెంకటేశం బిఆర్ఎస్ పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు, రబ్బానీ యంఐయం ఝరాసంగం మండల అధ్యక్షులు, నరసింహ గౌడ్ కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్, ఎజాజ్ బాబా టిఆర్ఎస్ పార్టీ ఝరాసంగం పట్టణ అధ్యక్షులు, శివరాజ్ బహుజన సంఘర్షణ సమితి అధ్యక్షులను సన్మానీచడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు... జైరాజ్ మాదిగ జిల్లా



ఉపాధ్యక్షులు,నిర్మల్,ధనరాజ్,హనోక్ తరుణ్, నాగేష్, ప్రశాంత్, రాజు,దినాకర్,ప్రశాంత్, నరేష్, ఇమ్మానుయేల్, అభిషేక్, బన్నీ, డాన్నీ, శ్రీను, రమేష్,నర్సి%శీ%ములు,శ్రీకాంత్,ప్రవీణ్, చిరంజీవి, బాలరాజ్, రహీం, అరుణ్,భాను మాదిగలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

అందోల్)



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం శుక్రవారం జోగుపేట పబ్బతి హనుమాన్ వద్ద తెలంగాణ ఏఐసిసి రాష్ట్ర విహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమల్లో ఉచిత విద్యుత్ రైతు భరోసా ఆరోగ్యశ్రీ మహిళలకు ఉచిత బస్సు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని ఆందోల్ నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలు ఎన్నో మరియు గత బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఏ ఒక్క రేషన్ కార్డు కానీ ఉద్యోగస్తులు కానీ వెయ్యలేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నుండి రైతుల ఆనందాల్లో మునిగిపోతున్నారని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా రాష్ట్ర ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు త్రిష దామోదర కాంగ్రెస్ కార్యకర్తలు మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆయా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు